VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 07 జూన్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 320

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



ప్రధాని మోడీతో పవన్ భేటీ

# నిన్న 8.. నేడు 8..
# రేపు 88..!



2లో

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాదే విజయం

మేం మరింతగా పనిచేయాలని ప్రజల సందేశం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**అసెంబ్లీ ఎన్నికల్లో 8, లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలిచిన భాజపా.. 2028 శాసనసభ ఎన్నికల్లో 88 స్థానాలను కైవసం చేసుకుంటుందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.**



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్చ

**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వివిధ సంఘాల ప్రతినిధులు, త్రిసభ్య కమిటీ సభ్యులు గురువారం విన్నవించారు.**

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వివిధ సంఘాల ప్రతినిధులు, త్రిసభ్య కమిటీ సభ్యులు గురువారం విన్నవించారు. ఈమేరకు సీఎస్, సీఎం కార్యాలయం ప్రధాన కార్యదర్శితో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు డాక్టర్ చిన్నారెడ్డి, ఆచార్య కోదండరాం, టీజీవో కేంద్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిశారు. అంతకుముందు త్రిసభ్య కమిటీ సభ్యులతో టీజీవో, టీఎన్జీవో నేతలు నాంపల్లిలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో సమావేశమై చర్చించారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ ఉంటుందని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. ఆ తర్వాత వారంతా సీఎస్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా పెండింగ్ డీఏల మంజూరు, ఆరోగ్య కార్డులు, 317 జీవో సమస్యలు, సీపీఎస్ రద్దు, ఆంధ్రలో పనిచేస్తున్న 144 మంది తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తేవడం, గచ్చిబౌలి ఇళ్ల స్థలాలు బీటీఎన్జీవో సొసైటీకి ఇప్పించడం, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరు, రాష్ట్ర స్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల ఏర్పాటు తదితరాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం సీఎం కార్యాలయం ప్రధాన కార్యదర్శి శేషాద్రిని కలిసి అంశాల వారీగా చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## హైదరాబాద్‌లోపలుచోట్ల
# భారీ వర్షం

**ప్రధాన రహదారులపై నిలిచిన వాననీరు**

**పలుచోట్ల ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బందులు**

**హైదరాబాద్:** గురువారం సాయంత్రి నుంచి హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మియాపూర్, శేరిలింగంపల్లి, రాయదుర్గం, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, బాలానగర్, సికింద్రాబాద్, హబ్సీగూడ, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్‌నగర్‌లో వాన పడింది. దీంతో ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ రాత్రి, రేపు కూడా హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# ఇంకా తేలని 'ఎమ్మెల్సీ' ఫలితం

**నల్లగొండ:** వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం రెండో ప్రాధాన్యత ఓట్లతోనే తేలనుంది. మొదటి ప్రాధాన్యత ఓట్లలో గెలుపునకు సరిపడా ఓట్లు ఎవరికీ రాలేదు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అత్యధిక ఓట్లు (1,22,813) వచ్చినా, 18,565 ఓట్ల ఆధిక్యంలో ఉన్నా.. గెలుపునకు సరిపడా ఓట్లు మాత్రం సాధించలేకపోయారు. గెలుపు కోసం 1,55,095 ఓట్లు సాధించాల్సి ఉంది. దీంతో గురువారం రాత్రి 10 గంటలకు ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.

**గెలుపెవరిదో?**

హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదనే ఉత్కంఠ కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యతలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య ఓట్ల తేడా 18,565 మాత్రమే ఉంది. తీన్మార్ మల్లన్న గెలవాలంటే రెండో ప్రాధాన్యత ఓట్లలో 32,282 ఓట్లు సాధించాల్సి ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతలో 1,04,248 ఓట్లు రాగా, ఆయన గెలవాలంటే 50,847 ఓట్లు రెండో ప్రాధాన్యతలో రావాల్సి ఉంది. అయితే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు స్వంతంత్ర అభ్యర్థి అశోక్‌కు కూడా భారీగానే ఓట్లు లభించాయి. మొత్తం 52 మంది అభ్యర్థులలో ఈ నలుగురు అభ్యర్థులకు 3,00,071 ఓట్లు వచ్చాయి.

మిగిలిన అభ్యర్థులందరికీ 10,118 ఓట్లు లభించాయి. ఇవన్నీ ఎలిమినేషన్‌లో క్రమంగా పోనున్నాయి. ఈ ఓట్లను లెక్కించినా గెలుపు టార్గెట్‌ను అభ్యర్థులు చేరుకునే అవకాశం లేదు. స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29,697 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఆయన్ను ఎలిమినేట్ చేసి, ఆయనకు వచ్చిన రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించినా గెలుపు కష్టంగానే కనిపిస్తోంది.

# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు.

# ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే !

ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిస్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్ధిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్‌ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీఛార్జిని ఖండించిన బిఆర్‌ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డీనే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్‌ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్‌ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్‌ఎస్ బాటలోనే బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ఇర్మానాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్‌ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్‌ఎస్ అలా చేసే చతికిల పడింది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. మరోమారు అధికారంలోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించాలి.

# నిన్న 8.. నేడు 8.. రేపు 88..!

దిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో 8, లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలిచిన భాజపా.. 2028 శాసనసభ ఎన్నికల్లో 88 స్థానాలను కైవసం చేసుకుంటుందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మరింత కష్టపడి పనిచేయాలని తమను ప్రజలు ఆదేశించినట్లు ఫలితాలు చెబుతున్నాయని, వారి ఆదేశం ప్రకారం పూర్తిస్థాయిలో పనిచేసి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 46 అసెంబ్లీ స్థానాల పరిధిలో సంపూర్ణ ఆధిక్యాన్ని సాధించిన తాము.. వచ్చే ఎన్నికల నాటికి దీన్ని రెట్టింపు చేసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. గురువారం దిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు తన పరిపాలనకు రెఫరండం అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కాంగ్రెస్‌కి 1% ఓట్లు పెరిగితే, భాజపాకు అసెంబ్లీ ఎన్నికల కంటే 21% ఓట్లు పెరిగాయని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు అమలు చేయలేకపోవడంతో ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు.

సంక్షేమం, అభివృద్ధి ఫలితాలివి..

'ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత కానీ భాజపా ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున ఓట్లు, సీట్లు సాధించిన దాఖలా లేదు. 8 పార్లమెంటు స్థానాలు గెలవడం భాజపా, మోదీలపై ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనం. ఆరు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14% ఓట్లతో 8 స్థానాల్లో భాజపాను గెలిపించిన తెలంగాణ ప్రజలు.. లోక్‌సభ ఎన్నికల్లో 35% ఓట్లతో 8 పార్లమెంటు సీట్లతో ఆశీర్వదించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన భారాస ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఆ పార్టీ 14 ఎంపీ సీట్లలో మూడో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్‌కు గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సెగ్మెంట్లలో కూడా ఓటింగ్ తగ్గింది. అనేక స్థానాల్లో భాజపా బలం పెరిగింది. గత పదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసింది. అందుకు ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

భాజపాయే ప్రత్యామ్నాయం

'ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం మహబూబ్‌నగర్‌తోపాటు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత స్థానం మెదక్‌లలో ఆ రెండు పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా భాజపా విజయం సాధించడం తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలకు సూచిక. భారాస బలహీనపడడం, కాంగ్రెస్‌పై విపరీతమైన వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా భాజపా ఉండాలని ప్రజలే నిర్ణయించి ఆదరించినట్లు భావిస్తున్నాం' అని కిషన్‌రెడ్డి వివరించారు. మీరు ప్రభుత్వంలో ఉంటారా? పార్టీ కోసం పనిచేస్తారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ 'నేను ప్రభుత్వంలో ఉన్నా.. లేకున్నా పార్టీ కోసం పనిచేస్తా' అన్నారు. మీరు భాజపా జాతీయ అధ్యక్షుడు అవుతారన్న ప్రచారం జరుగుతోంది కదా? అని ప్రశ్నించినప్పుడు 'నా మీద మీకు ఏమైనా కోపం ఉందా?' అని నవ్వుతూ విలేకరులకు ఎదురుప్రశ్న వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, జనసేన, భాజపాల కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడంపై పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. మూడు పార్టీలకు అభినందనలు, ఏపీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఇది చాలా కాస్ట్లీ గురూ..



ఒక్క నిమ్మకాయ ధర రూ.1.5 లక్షలు పలికిందంటే మీరు నమ్ముతారా. లక్షన్నర పలికేలా ఆ నిమ్మకాయలో ఏం ఉంది అనుకుంటున్నారా. అది ఏమైనా బంగారంతో చేశారా అని ఆశ్చర్యపోతున్నారా. అదేం లేదు. అది సాధారణ నిమ్మకాయనే. మరి దానికి ఎందుకు అంత రేటు. దాని ప్రత్యేకత ఏంటి. అసలు అంత ధర ఎందుకు పలికింది. ఆ విశేషాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాధారణంగా మనం వాడే నిమ్మకాయ ధర ఎంత ఉంటుంది. మహా అయితే ఓ రూ.5 ఉంటుంది. మరీ డిమాండ్ ఎక్కువ ఉంటే రూ.10 కు విక్రయిస్తారు. కానీ ఈ నిమ్మకాయ ధర వింటే మాత్రం షాక్ అవ్వాల్సిందే. ఎందుకంటే ఆ నిమ్మకాయ రూ.1.5 లక్షలు పలికింది. ఈ వార్త విన్నవారు అంతా ఆశ్చర్యంతో నోరెళ్లబెడుతున్నారు. ఆ నిమ్మకాయ వేలంలో రూ.1.5 లక్షలు పలకడం అందర్నీ ముక్కున వేలేసుకునేలా చేసింది. ఎందుకంటే అది ఒక పురాతనమైన నిమ్మకాయ. పురాతనమై ంది అంటే వందల ఏళ్ల క్రితం నాటిది. ఇంగ్లాండ్‌లోని ఒక కుటుంబానికి ఒక విచిత్రమైన వస్తువు కంటపడింది. అది కొన్ని శతాబ్దాల కిందట అప్పటి మంత్రి వర్గంలో ఉన్న వారిది అని ఆ కుటుంబం వెల్లడించింది. అయితే 18 వ శతాబ్దంలోని నిమ్మకాయగా పేర్కొన్నారు. 2 అంగుళాల వెడల్పుతో గోధుమ రంగులో ఉన్న ఆ ఎండిన నిమ్మకాయపై చెక్కిన వివరాల ప్రకారం అది 1739 సంవత్సరం నాటిదని తెలుస్తోంది. ఆ నిమ్మకాయను నవంబర్ 3 1739 న మిస్టర్ పి లూ ఫ్రాంచినీ.. మిస్ ఇ బాక్స్ టర్‌కి అందిం చినట్లు దానిపై రాసి ఉంది.

# డ్రైవర్ల కోసం భవనాల నిర్మాణం

దేశవ్యాప్తంగా ఉన్న ట్రక్కు డ్రైవర్లకు ప్రధాని మోదీ ఒక శుభవార్త తెలిపారు. నిత్యం సుదూర ప్రాంతాలకు డ్రైవింగ్ చేసే డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. తగినంత రెస్ట్ లేక డ్రైవర్లు అలసిపోవడంతో.. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. వీటిని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మోదీ చెప్పారు. ఇంతకీ ఈ భవనాలు ఎక్కడ నిర్మిస్తారు. అందులో ఏమేం సౌకర్యాలు ఉంటాయి. శుక్రవారం ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024 లో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశంలో ఉన్న ట్రక్కు డ్రైవర్లకు ఒక గుడ్‌న్యూస్ చెప్పారు. ట్రక్కు డ్రైవర్ల కోసం నేషనల్ హైవేల వెంబడి కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక సౌకర్యాలతో భవనాలను నిర్మించనున్నట్లు ప్రధాని ప్రకటించారు. ఈ భవనాలు లక్షలాది మంది ట్రక్కు డ్రైవర్లకు ఉపయోగపడతాయని వెల్లడించారు. నేషనల్ హైవేలలో వందలు, వేల కిలోమీటర్ల పాటు సరకు, ఇతర వస్తువులను రవాణా చేసే ట్రక్కులను నడిపించే డ్రైవర్లు నిద్ర, విరామం లేకుండా ప్రయాణిస్తారని.. అలాంటి వారికి విశ్రాంతి లేకుండా పనిచేస్తుండటంతో రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. అయితే అలాంటి ట్రక్కు డ్రైవర్ల కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని తెలిపారు. దేశంలోని అన్ని నేషనల్ హైవేలపై ప్రత్యేక భవనాలు నిర్మించనున్నట్లు ప్రకటించారు. సుదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు సరైన విశ్రాంతి పొందేలా వెయ్యి బిల్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆ భవనాల్లో ఆహారం, నీరు, వాష్‌రూమ్స్, పార్కింగ్, విశ్రాంతి గదులతో పాటు మెరుగైన సౌకర్యాలతో ఆధునిక భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో దేశవ్యాప్తంగా 1000 భవనాలను నిర్మించి ఆ తర్వాత మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మన దేశ ఆర్థిక వ్యవస్థలో వాహన రంగం చాలా కీలకమైన పాత్ర వహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లే కారణం అని తెలిపారు. అలాంటి డ్రైవర్లు అదనపు గంటలు, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం వల్లే ఎక్కువ ప్రమాదా లు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని ప్రధాని గుర్తు చేశారు. అలాంటి వారి కోసమే ఈ భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. దేశంలో 2014కు ముందు పదేళ్లలో 12 కోట్ల వాహనాలు అమ్ముడైతే.. 2014 తర్వాత పదేళ్ల కాలంలో 21 కోట్ల వాహన కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. ఇక పదేళ్ల క్రితం దేశంలో 2 వేల ఎలక్ట్రిక్ వాహనాలు ఉంటే.. ప్రస్తుతం 12 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలకు చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పరుగులు తీస్తోందని ప్రధాని మోదీ వెల్లడించారు. తాము వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఓపికతో కాసుల పంట!



స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు షార్ట్ టర్మ్ కాకుండా లాంగ్ టర్మ్ పెట్టుబడులతో మంచి రిటర్న్స్ అందుకోవచ్చు. ఓపికతో ఎదురుచూస్తే లాభాలు వస్తాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు ఇలాగే ఒక స్మాల్ క్యాప్ స్టాక్ నాలుగేళ్లలో అద్భుతమైన రిటర్న్స్ అందించింది. లక్ష పెట్టుబడితో ఏకంగా రూ. 55 లక్షలు రావడం విశేషం. దీని గురించి తెలుసుకుందాం.

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? ఏదో పెట్టుబడులు పెట్టి నెలకో, రెండు నెలలకో అమ్మేస్తామంటే మంచిది కాదు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఓపిక ఉండాలి. ఆర్థిక క్రమశిక్షణ ఉండాలి. మార్కెట్లపై మంచి అవగాహన ఉండాలి. మార్కెట్లను జాగ్రత్తగా గమనిస్తూ ఆయా కంపెనీల ఫలితాలు, ప్రకటనలు, పెట్టుబడి ప్రణాళికలు, వ్యూహాలు, ఒప్పందాలు ఇలా అన్నింటినీ పరిశీలిస్తూ క్రమపద్ధతిలో ఇన్వెస్ట్ చేస్తుండాలి. ఇన్వెస్ట్ చేశాక దీర్ఘకాలం పాటు హోల్డ్ చేసి ఉంచాలి. ఇలాంటి సమయంలోనే పెన్నీ స్టాక్స్ కూడా మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్‌కు బంపర్ రిటర్న్స్ ఎలా వస్తాయో తెలుసుకునేందుకు మనం ఇప్పుడు ఒక స్టాక్ గురించి తెలుసుకోవాలి. అదే సూరజ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్. గత నాలుగేళ్ల కాలంలో ఈ స్టాక్ రూ. 8 నుంచి రూ. 445 కు ఎగబాకింది. లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఈ క్రమంలోనే ఏకంగా 5400 శాతం రిటర్న్స్ ఇచ్చింది.


ఈ స్టాక్ చరిత్ర ఇదీ.. గత నెల వ్యవధిలో కూడా సూరజ్ ప్రొడక్ట్స్ షేరు రూ. 425 నుంచి రూ. 445 కు పెరిగింది. ఇక్కడ 4 శాతం పెరిగింది. గత 6 నెలల వ్యవధిలో అయితే రూ. 229 నుంచి 95 శాతం పెరిగి రూ. 445కు చేరింది. ఏడాది వ్యవధిలో చూస్తే రూ. 135 నుంచి రూ. 445 కు పెరిగింది. ఇక్కడ 230 శాతం లాభాలు ఇచ్చిందని చెప్పొచ్చు. రెండేళ్ల వ్యవధిలో రూ. 112 నుంచి రూ. 445 కు చేరింది. 300 శాతం రిటర్న్స్ ఇచ్చింది. గత మూడేళ్ల వ్యవధిలో రూ .35 నుంచి ప్రస్తుత స్థాయికి చేరింది. ఇక్కడ 1200 శాతం రిటర్న్స్ చూడొచ్చు. అదే నాలుగేళ్లలో రూ. 8 నుంచి 5400 శాతం పెరిగి రూ. 445 కు చేరింది. ఇదే ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూసినట్లయితే 6 నెలల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే నేడు అది రూ. 1.95 లక్షలయ్యేది. ఏడాది కిందట రూ. లక్ష పెట్టినోళ్లకు ఇప్పుడు రూ. 3.30 లక్షలొచ్చాయి. మూడేళ్ల కిందట రూ. లక్ష పెట్టినోళ్ల సంపద రూ. 13 లక్షలకు చేరింది. అదే నాలుగు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష ఇన్వెస్ట్ చేస్తే అది నేడు రూ. 55 లక్షలకు చేరడం విశేషం. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 455.60 కాగా.. కనిష్ట విలువ రూ. 116.50 గా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 506.62 కోట్లుగా ఉంది.

**ఏదో పెట్టుబడులు పెట్టి నెలకో, రెండు నెలలకో అమ్మేస్తామంటే మంచిది కాదు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఓపిక ఉండాలి. ఆర్థిక క్రమశిక్షణ ఉండాలి. మార్కెట్లపై మంచి అవగాహన ఉండాలి. మార్కెట్లను జాగ్రత్తగా గమనిస్తూ ఆయా కంపెనీల ఫలితాలు, ప్రకటనలు, పెట్టుబడి ప్రణాళికలు, వ్యూహాలు, ఒప్పందాలు ఇలా అన్నింటినీ పరిశీలిస్తూ క్రమపద్ధతిలో ఇన్వెస్ట్ చేస్తుండాలి.**

# ఖరీఫ్ వరి ధాన్యానికి 2680

వరి ధాన్యానికి ఏ గ్రేడ్ రకం క్వింటాలుకు 2680, పత్తికి క్వింటాలు కు 7200 వరకు ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో సాగులోకి వచ్చే పంటల విస్తీర్ణంలో ఈ రెండు పంటలే 80శాతంపైగా సాగులో కి రానున్నాయి. వాణిజ్యపంటల్లో మిరపకు 16500 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేశారు. మొక్కజొన్నకు కూడా 2350 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్రవిభాగం రాష్ట్రంలో పండించే పంటలపైన ప్ర తిఏటా ముందస్తు పంటల ధరల అంచనాల ని వేదికలను రూపొందిస్తుంది. రాష్ట్రంలోని ముఖ్యమైన మార్కెట్లలో గత ఆరునుంచి 22 సంవత్సరాల కు సంబంధించిన వివిధ రకాల పంటలకు ల భించిన ధరలను విశ్లేషించి అంచానాలు రూపొంది స్తూ వస్తోంది. పంట రకం , నాణ్యత, ,అంతర్జాతీ య మార్కెట్ల ధరలు , ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా అంచనాల ధరల్లో మార్పులు కూడా ఒక్కోసారి ఈ అంచనా ధరలను ప్ర భావితం చేస్తుంటాయని తెలిపింది. విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆర్థిక సహాయంతో ప్రతిఏటా పంటల ముందస్తు మార్కెట్ ధరల నివేదికలను విడుదల చేస్తుంది. కేంద్రం 2024-25 సంవత్సర కాలానికి సంభంధించి ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వివిధ రకాల పంటలకు ముందస్తు ధరలు ఆయా పంటల కోతల సమయంలో ఏవిధంగా ఉంటుందో అంచనా వేసింది. ఈ ముందస్తు ధరలను అంచనా వేసేందుకు రాష్ట్రంలోని మార్కెట్ సర్వేలను అనుసరించింది. పంటల ముందస్తు ధరల అంచనా నివేదికను విడుదల చేసింది.

వరికి నవంబర్ డిసెంబర్ మధ్యకాలంలో సూర్యాపేట మార్కెట్‌లో క్వింటాలు 2203-2350 కి అంచనా వేసింది. అదే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి జమ్మికుంట మార్కెట్‌లో 2290-2680 గా అంచనా వేసింది. మొక్కజొన్న అక్టోబర్‌నవంబర్ మధ్యకాలంలో బాదేపల్లి మార్కెట్‌లో 2150-2350 గా అంచనావేసింది. జొన్న పంట ధర సెప్టెంబర్‌అక్టోబర్ మధ్య కాలంలో మహబూబ్ నగర్ మార్కెట్‌లో 2200-2500 రూపాయలుగా అంచనా వేసింది. సజ్జపంటకు నిజామాబాద్ మార్కెట్‌లో 1990-2270 గా అంచనా వేసింది. రాగి పంటకు మహబూబ్‌నగర్ మార్కెట్‌లో 2710-3120గా అంచనా వేసింది. పెసరకు సూర్యాపేట మార్కెట్‌లో 7200-7500 గా అంచనా వేసింది. కందికి జనవరి,ఫిబ్రవరి నెలల మధ్య తాండూర్ మార్కెట్‌లో 9500-9800 గా అంచనా వేసింది. ఇదే మార్కెట్‌లో మినుముకు 7090-7580 గా అంచనా వేసింది.



# తెలంగాణ వ్యాప్తంగా బడిబాట ప్రారంభం

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి బడిబాట ప్రారంభమైంది. జూన్ 19వరకు కొనసాగనున్న బడిబాటలో భాగంగా.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించనున్నారు. బడిబాట ప్రోగ్రాంలో భాగంగా జూన్ 12న సీఎం రేవంత్ రెడ్డి స్కూళ్లను పున:ప్రారంభించనున్నారు. పాఠశాలల రీ ఓపెన్ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనున్నారు సీఎం, మంత్రులు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.

## ఆరు నెలలకే ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్.

## ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.




వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, జూన్ 6: అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజల విశ్వాసం కాంగ్రెస్ కోల్పోయిందని, అందుకు కారణం అయిన సిఎం రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9న తెలంగాణతల్లి ఉత్సవాలను జరపాలని నిర్ణయించడం సిగ్గుచేటని అన్నారు.
భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ నాయకులు, రేవంత్ బుద్ధి తెచ్చుకొని ప్రవర్తిస్తారు అనుకుంటే మల్లి అవే అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలలో ప్రజల విశ్వసన్ని కోల్పోయి ప్రజలంతా ఏకం అయ్యి బుద్ధి చెప్పిన ఆత్మవిమర్శ చేసుకోకుండా ఇంకా బిజెపి పైన ఏడవడం సరికాదని, రేవంత్ 15 స్థానాలు గెలుస్తామని గొప్పలు పలికి సొంత జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాల ఓటమికి బాధ్యత వహించి తక్షణమే రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. బిజెపి డబుల్ డిజిట్ గెలుస్తుందని చెప్పడం జరిగిందని ఎనిమిది స్థానాలలో ప్రజలు బిజెపిని ఆశీర్వదించి భారీ మెజారితో గెలిపించారని, పలు చోట్ల రెండో స్థానంలో గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ కి వచ్చిన సీట్లు కూడా బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతోనే సాధ్యం అయినాయని అన్నారు. ఫోన్ టాపింగ్, కాళేశ్వరం అంశాల పైన రేవంత్ కి కెసిఆర్ కి ఒప్పందం కుదిరిందని, రేవంత్ చిహ్నాలు, గుర్తులు మార్చే శ్రద్ధ పాలనపైన పెట్టి ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తే బాగుంటదని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకపోతే తెలంగాణ ప్రజలు ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. రేవంత్ సోనియా మెప్పు కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని, ఆనాడు బలిదేవత సోనియామ్మ అన్న రేవంత్ ఈనాడు తెలంగాణ తల్లి అని ఆమె పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించడం బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రేవంత్ నీకు దమ్ముఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించలని,మత రాజకీయాలతో, ఓ వర్గం మెప్పు కోసం తెలంగాణ అమరుల ఆశయాలను, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాలని చుస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇందూర్ అర్బన్ లో పది శాతం ఓట్లు పెరిగాయి అని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పిఠాన్ని కైవసం చేసుకుంటాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.

**- పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, జూన్ 6:**

కార్పొరేట్, ప్రైవేటు ఫీజుల దోపిడీ నియంత్రించాలని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లీలో గురువారం ఎర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు దుయ్యబట్టారు. ఎల్కేజీ నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నో, ఈ టెక్నో, ఐఐటి పేర్లతో తోక పేర్లను తగిలించి బోర్డులను ఏర్పాటు చేసి యదేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించడం కోసం టెస్టులు పెడుతూ అడ్మిషన్లు బహిరంగంగా నమోదు చేస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నమోదు చేసి విద్యాసంస్థలలోనే పాఠ్యపుస్తకాలు అమ్మకాలు మొదలుపెట్టి విద్యాసంస్థలోనే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేసి, బహిరంగపరచాలి, కానీ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. స్కూలు ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, దోబీ ఫీజులతొ పాటు రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు దండుకుంటున్న కనీసం అధికారులు పట్టించుకోని దుస్థితి నెలకొందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నరేందర్, కర్క గణేష్, , జిల్లా ఉపాధ్యక్షులు ఆశురు, అనిల్, సహాయ కార్యదర్శులు నిఖిల్, చందు, నాయకులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ టియు నేతకు ఘనంగా సన్మానం.









## బీడి సెంటర్లను సందర్శించిన తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు

**వేగుచుక్క న్యూస్, జగిత్యాల, కోరుట్ల,**

**మెట్ పల్లి, కమ్మర్ పల్లి, జూన్ 6:**

బీడి పరిశ్రమలో వేతనాల పెంపు కోసం కృషి చేసిన తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం(బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. ఆంజనేయులు, నాయకులు జగదీష్ లను వివిధ బీడి కంపెనీలకు చెందిన ప్యాకర్లు, బట్టి కార్మికులు ఘనంగా సన్మానించారు. గురువారం కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్, మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల మండలాల పరిధిలో గల బీడి సెంటర్లను
తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం(బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొని, కార్మిక నాయకులను శాలువలతో సన్మానించారు.
ఈ సందర్భంగా తెలంగాణ బహుళజన బీడీకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమ లో పనిచేస్తున్న దాదాపు 8 లక్షల మంది బీడీ కార్మికులకు, బీడీ ప్యాకర్లకు, బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులు, బుర్రలు పెట్టె కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి, మూల వేతనాలు పెంచాల్సి ఉందన్నారు. గత ఒప్పందం ఏప్రిల్ 31ముగిసిందన్నారు. దీనితో తమ సంఘం వేతనాల పెంపు కోసం యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. స్పందించిన బీడీ యాజమాన్యం మే 25న హైదరాబాద్ లో సుమారు 7 గంటల పాటు చర్చలు జరిపి వేతనాలు పెంచడం జరిగిందని వివరించారు. బీడీ కార్మికులకు వెయ్యి బీడీ కార్మికులకు, ప్రస్తుతం ఉన్న వేతనం రూ" 4-25 పైసలు, బీడీ యాజమాన్యం పెంచారని అన్నారు. అలాగే బీడీ ప్యాకర్లకు ప్రస్తుతం ఉన్న వేతనంపై నెలకు రూ" 3650, బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులకు రూ" 1700 పెంచారని అన్నారు. ప్రత్యేకంగా ఎంఎస్ లంగర్ బీడీ కంపెనీ యాజమాన్యంతో జరిగిన చర్చల్లో బీడీ కట్టలకు బుర్ర లు (బాక్స్) పెట్టె కార్మికులకు నెలకు రూ" 1600 పెంచుకోవడం జరిగిందన్నారు. కార్మికుల పక్షాన తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, (బిఎల్ టీయూ) పోరాడి వేతనాలు పెంపుకు కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బీడి కంపెనీలకు చెందిన ప్యాకర్లు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ పట్టాభిషేక దివస్.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, జూన్ 6**

చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దివస్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని రైల్వే స్టేషన్ చౌరస్తా, బోర్గాం కమాన్ చౌరస్తా లలో గల శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ సేవా సమితి అధ్యక్షులు ఎం. లక్ష్మణరావు, సభ్యులు రవికుమార్, నరేంద్ర, గజనంద్, దిగంబర, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, విజయ్, కుమార్ , సురేష్ పాల్గొన్నారు.



# అవినీతిపరులను బోను ఎక్కించాల్సిందే !


కేంద్రంలో ఎన్‌డిఎ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతోంది. ఎపిలో కూడా చంద్రబాబు నాయుడు మరోమారు అధికార పగ్గాలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గతం కన్నా మిన్నగా పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ప్రజల సమస్యలపై తక్షణం స్పందించాలి. దేశాభివృద్ధికి రూట్‌మ్యాప్ సిద్దం చేసుకోవాలి. రాష్ట్రాలను అభివృద్ధి చేసే క్రమంలో పార్టీలకు అతీతంగా నడుచుకోవాలి. అలాగే అధికారం అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడి, రాష్ట్రాలను దివాళా తీయించిన నిరంకుశ నేతలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి చర్యలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అవినీతి అక్రమాస్తుల కేసులు మళ్లీ ముందుకు రానున్నాయి. జగన్ ఇప్పటికే బెయిల్‌పై ఉంటూ రాజ్య మేలారు. అలాగే అనేక అవినీతి కేసుల్లో పీకల్లోతు వరకు మునిగారు. వీటిని తవ్వి తీయడానికి అధికారంలోకి వచ్చే తెలుగుదేశం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ తెలంగాణలో కూడా కెసిఆర్ ఫోన్‌ట్యాపింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడంతో బిఆర్ఎస్ ప్రభ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఉంటారో..జారుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓటమి పాలయిన మాజీ ముఖ్యమంత్రులకు కేసులను ఎదుర్కోక తప్పని పరిస్థితి రాబోతున్నది. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ కారణంగా కొంత స్తబ్దత ఏర్పడింది. జగన్ కూడా అధికారంలో ఉండగా విచ్చలవిడిగా అధికార దుర్వినయోగానికి పాల్పడ్డారు. చంద్రబాబును, ఆయన అనుచరులను వేటాడి వెంటాడారు. ఇవన్నీ చూస్తూ ఊరుకునే కేసులు కావు. ప్రధానంగా ఇసుక, మట్టి మాఫియాలు దోచుకున్నాయి. అలాగే మద్యపాన నిషేధం చేయకపోగా లోకల్ బ్రాండ్లతో వేలకోట్లు దొచారు. వీటన్నటిపైనా టిడిపి శ్రేణులు గత ఐదేళ్లుగా పోరాడుతున్నారు. అనేక కేసులు ఎదుర్కొన్నారు. ఇలాంటి వాటిని చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. అనేక రంగాల్లో అవతవకలు జరిగాయి. భూ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికి మించి వివేకానందరెడ్డి మర్డర్ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు సక్రమంగా సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్రంలో ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఏర్పడ్డా ఎన్‌డిఎ భాగస్వాములకు ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబుకు కూడా ప్రాధాన్యం మరింతగా పెరిగినట్లే . ఈక్రమంలో అనేక అవినీతి కేసుల్లో చరంద్రబాబు చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. కేంద్రంపై ఒత్తడి తెచ్చికేసుల దర్యాప్తులో వేగం పెంచే అవకాశం ఉంది. అలాగే ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరితే తెలుగుదేశం పార్టీ కీలకమైన మంత్రి పదవులను పట్టుబట్టి తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేంద్రంలో కీలకంగా ఉంటారు. ఇకపోతే తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను ఇరికించే ప్రయత్నం చేశారన్న విషయంలో బిజెపి ఊరుంటుందనడానికి లేదు. ఇప్పుడు బిఆర్ఎస్‌తో అంటకాగాల్సిన అవసరం కూడా బిజెపికి లేదు. వందల మంది ఫోన్లను ట్యాప్ చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చివరకు రాజకీయంగా అతఃపాతాళానికి తొక్కివేయబడ్డారు. రాజకీయంగా ఇప్పటికప్పుడు చక్రం తిప్పేది లేదు. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియదు. అప్పటి వరకు బిఆర్ఎస్ నిలదొక్కుకునేది కూడా కష్టమే. ఉన్న ఎమ్మెల్యేలు కూడా అంటిపెట్టుకుని ఉంటారని కూడా లేదు. ఈ క్రమంలో కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేందుకు సాయం చేసేవారు కూడా లేదు. సొంత మనుషులను పరాయివాళ్లలా అనుమానించి దూరం చేసుకున్నారు. ఉద్యమం నాడు వెన్నంటి నడిచిన వారెవరూ ఆయన వెంటలేరు. ఇప్పుడు ఆయనే ఒంటరి అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలతో పార్టీ మొత్తంగా దెబ్బతింది. ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడం, డిపాజిట్లు కూడా దక్కకపోవడంతో ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోయింది. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించడం వల్లనే కేసీఆర్‌కు ప్రస్తుత దుస్థితి దాపురించింది. కేసీఆర్ తరహాలో అధికారంతో విర్రవీగిన వారికి ఈ తరహా పతనమే తప్పదని జగన్ కూడా రుజువు చేశారు. కేంద్రంలో మోడీ కూడా ఇదే తరహాలో అధికార ఆధిపత్యం చెలాచించినా..గుడ్డిలో మెల్లలా కూటమితో బయటపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించరాదని మోడీ, జగన్, కెసిఆర్ ల ఉదాహరణలు చెప్పుకోవాలి. బలమైన నాయకులను పక్కన పెట్టుకోగూడదని కోరుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఈ ధోరణి అధికంగా ఉంటుంది. కేసీఆర్,జగన్ కూడా ఇదే మార్గంలో పయనించి ఇప్పుడు అధికారం కోల్పోయారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్లను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ నింపుకొన్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోయారు. ఎన్‌డిఎ పక్షాలకు ఇంకా కొంచె ఎక్కువ సీట్లు వచ్చి, బిజెపికి తక్కువ సీట్లు వచ్చివుంటే మోడీ పరిస్థితి కూడా రివర్స్ అయ్యేది.





# కాంచన-4ను అనౌన్స్ చేసిన లారెన్స్

తమిళం నుంచి వచ్చిన బ్లాక్ బస్టర్ హారర్ చిత్రాలలో కాంచన ఫ్రాంచైజీ ఒకటి. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాలు సూపర్ హిట్ అందుకున్నాయి. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు రాఘవ లారెన్స్. ఈ సందర్భంగా పోస్టర్‌ను కూడా విడుదల చేశాడు. ఇక రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.



# డబుల్ ఇస్మార్ట్ పూర్తిలో రామ్

టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం ఒక మంచి కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఎ÷-లాప్‌గా నిలిచింది. ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నాడు రామ్. ఇప్పటికే హరిశ్ హరీష్ శంకర్‌తో ఒక సినిమా చేయబోతున్న రామ్ మరోవైపు నెట్‌ప్లిక్స్‌తో కలిసి డిజిటల్ ఎంట్రీకి రెడీ అవుతున్నాడు. ఇక ఇవి కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రామ్ లైన్‌లో పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్‌తో రామ్ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ఈ గ్యాప్‌ను రామ్ త్రివిక్రమ్‌తో ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. రామ్ సోంత నిర్మాణ సంస్థ ప్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# పవన్ ప్రయాణంపై అకీర వీడియో

## రేణూదేశాయ్ విడుదలతో వైరల్




ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అఖండ విజయాన్ని సాధించడంతో మెగా ఫ్యామిలీ అంతా సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో పవన్ కుమారుడు అకీరా ఎడిట్ చేసిన వీడియోను రేణూ దేశాయ్ పంచుకోగా వైరల్‌గా మారింది. నెటిజన్లంతా కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'కొన్ని వారాల క్రితం వాళ్ల నాన్న కోసం అకీరా నందన్ చేసిన ప్రత్యేక వీడియో ఇది. పవన్‌పై తనకున్న ప్రేమకు ఇది నిదర్శనం. తన తండ్రి విజయంపై అకీరా ఎంతో ఆనందంగా, గర్వంగా ఉన్నాడు' అని రేణు దేశాయ్ దీనికి క్యాప్షన్ పెట్టారు. 'ఖుషి' నుంచి 'భీమ్లానాయక్' వరకు పవన్ చేసిన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులతో దీన్ని ఎడిట్ చేశారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుండగా 'గూస్‌బంప్స్ వస్తున్నాయంటూ' నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'ఎమ్మెల్యే గారి అబ్బాయి చేసిన వీడియో బాగుంది' అని ఒకరు కామెంట్ చేయగా.. 'ఇప్పటి వరకు చూసిన వాటిల్లో ఇదే బెస్ట్ వీడియో' అని మరో అభిమాని పేర్కొన్నారు.

# విజయ్ దేవరకొండతో సాయిపల్లవి

విజయ్ దేవరకొండతో సాయిపల్లవి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. సాయిపల్లవి సినిమాల విషయంలో వేగం పెంచింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' చేస్తూనే హిందీలో రెండు భారీ ప్రాజెక్ట్‌లు చేస్తోంది. అలాగే తమిళంలో 'అమరన్'లో నటిస్తోంది. అయితే ఇప్పుడామె కొత్తగా మరో కథ విన్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దీన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా

ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం నాయికగా సాయిపల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. సినిమా విషయంలో ఆమె సానుకూలంగా ఉందని సమాచారం. దీన్ని వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# కాజల్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ టాక్ ఏంటి?

కాజల్ ప్రధాన పాత్రలో సుమన్ చిక్కాల దర్శకత్వంలో వచ్చిన క్రైమ్, యాక్షన్ థ్రిల్లర్ మూవీ మెప్పించిందా? తెలుగులో సినిమాల సీజన్ మొదలైపోయింది. వారం వారం మూడు సినిమాలు చొప్పున ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఈ వారం ఆ సంఖ్య ఇంకా ఎక్కువే. వీటిలో టీమ్‌లో ఏసీపీ స్థాయిలో పనిచేస్తుంటారు. చూడటానికి శాంతంగా కనిపించినా, నేరస్థుల నుంచి నిజాలు రాబట్టడంలో దిట్ట. తనకు అప్పజెప్పిన కేసుల్ని అంత సులభంగా వదిలిపెట్టదని పేరు. రచయిత అమరేందర్ (నవీన్‌చంద్ర)ని ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆమె వ్యక్తిగత ఎంతో మంది జీవితాలతో ఆడుకున్న ఆ నేరస్థుడిని పట్టుకునే క్రమంలో సత్యభామకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి?ఆ కేసుని ఆమె వ్యక్తిగతంగా తీసుకోవడానికి కారణమేమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఎలా ఉందంటే: పరిశోధన దిగుతుంటారు. ఆ క్రమంలో ఎదురయ్యే సవాళ్లు, వెలుగులోకి వచ్చే అసలు నిజాలు, కేసు ముడి వీడే క్రమం ఎలా సాగిందనేదే ఈ కథలకి కీలకం. 'సత్యభామ' కూడా ఆ తాను ముక్కే. కాకపోతే ఇక్కడ నేరం ఎవరు చేశారనేది ముందే తెలిసిపోతుంది. అతన్ని వెతికి పట్టుకోవడమే పని.

ఒకటి... 'సత్యభామ'. నాయికా ప్రధానమైన ఈ సినిమాలో కాజల్ ప్రధాన పాత్ర పోషించారు. హిట్ సినిమాల దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పణలో, ఆయన స్క్రీన్‌ప్లే రచనలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రచార చిత్రాలు ఆసక్తిని రేకెత్తించాయి. మరి చిత్రం ఎలా ఉంది?కాజల్ యాక్షన్ మోడ్‌లో అదరగొట్టిందా?

కథేమిటంటే: కె. సత్యభామ షి జీవితానికంటే, వృత్తికే ఎక్కువ సమయం కేటాయిస్తుంటుంది. షి టీమ్‌లో పనిచేస్తున్నప్పుడే హసీనా అనే ఓ బాధితురాలు గృహ హింసని అనుభవిస్తూ సాయం కోసం సత్యభామ దగ్గరికి వస్తుంది. నీకేం కాదు, అంతా నేను చూసుకుంటానని ధైర్యం చెప్పి పంపించాక, భర్త చేతిలో దారుణ హత్యకి గురవుతుంది. హసీనా హత్య సత్యభామని ఎంతో కలచివేస్తుంది. హసీనాతోపాటు, ప్రధానంగా సాగే ఓ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ తరహా కథలు ఈ మధ్య తెలుగులో తరచూ వస్తున్నాయి. ఓ నేరం చోటు చేసుకుంటుంది. అది ఎవరు చేశారనేది అంతుచిక్కదు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా అత్యంత పకడ్బందీగా చేసిన ఆ నేరం వెనక గుట్టుని విప్పేందుకు ఓ పోలీస్ అధికారో లేదంటే ఓ డిటెక్టివో లేదంటే, బాధితుడో లేక అతని తాలూకా వ్యక్తులో రంగంలోకి పైగా కేస్‌ని ఛేదించేది ఓ మహిళా పోలీస్ అధికారి. ఆమె కేస్‌ని వ్యక్తిగతంగా తీసుకునే క్రమంలో పండిన భావోద్వేగాలు ఈ సినిమాని కాస్త ప్రత్యేకంగా మార్చేశాయని చెప్పుకోవాలి. కొత్త కథేమీ కాదు కానీ, ఇలాంటి సినిమాలకి కథనమే కీలకం. మంచి రచయితగా పేరున్న శశికిరణ్ తిక్క కథనం పరంగా తనదైన ప్రభావం చూపించే ప్రయత్నం చేశారు.